RNI NO: APTEL/26/A5325

www.mahinewsindia.com

# మహి న్యూస్

MAHI NEWS

Epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక



ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 01 సంచిక : 90 ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, పేజిలు : 4 వెల రూ. 2 గురువారం -17 - సెప్టెంబర్ - 2026

3ublished From : Chittoor circulated by YSR Kadapa I Kurnool I Guntur I East & West Godavari I Anatapuram I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana

## లొంగేది లేదు.. సుప్రీం లీడర్ బతికే ఉన్నారు

- అమెరికా, ఇజ్రాయెల్ ఒత్తిళ్లకు తలొగ్గే ప్రసక్తే లేదని ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ తేల్చిచెప్పారు.
- అదే సమయంలో ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ బతికే ఉన్నారని, ఆయన తన విధులను కొనసాగిస్తున్నారని సంచలన ప్రకటన చేశారు.



అమెరికా, ఇజ్రాయెల్ ఒత్తిళ్లకు తలొగ్గే ప్రసక్తే లేదని ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ తేల్చిచెప్పారు. అదే సమయంలో ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ బతికే ఉన్నారని, మిగతా 2లో

## రూ. 12,300 కోట్ల సీఎం విజయ్ డీల్ : 9 వేల ఉద్యోగాలు

- తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ బ్రిటన్ పర్యటన: రూ. 12,300 కోట్ల పెట్టుబడులు
- తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) పర్యటనలో భాగంగా నాలుగు కీలక పెట్టుబడి ఒప్పందాలపై సంతకం చేశారు.




చెన్నై: తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) పర్యటనలో భాగంగా నాలుగు కీలక పెట్టుబడి ఒప్పందాలపై సంతకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సమాచారం ప్రకారం, ఈ ఒప్పందాల విలువ దాదాపు మిగతా 2లో

### చిన్న శ్రీను రాకతో ఉత్తరాంధ్రలో

## టీడీపీ మరింత బలపడింది



- ఇటీవల టీడీపీలో చేరిన బొత్స మేనల్లుడు చిన్న శ్రీను
- మంత్రి కొండపల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీను
- స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా పని చేస్తానన్న శ్రీను
- వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) చేరికతో ఉత్తరాంధ్ర జిల్లాలో తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూరిందని ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మేనల్లుడు మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) చేరికతో ఉత్తరాంధ్ర జిల్లాలో తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూరిందని ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. కొండపల్లిని మజ్జి శ్రీనివాసరావు ఈరోజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గంటేడ శ్రీదేవి, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు సాదర స్వాగతం పలికారు. మిగతా 2లో

### ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్‌తో సీఎం రేవంత్ భేటీ..

## మూసీపై కీలక చర్చలు

- అగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
- మంగళవారం తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-ఎతో సీఎం సమావేశమయ్యారు.
- 'మా వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో అగా ఖాన్ ఫౌండేషన్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది.
- అగా ఖాన్ ఫౌండేషన్ సహకారంతో ఇటీవలే మా శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకున్నాం.
- అగా ఖాన్ ఫౌండేషన్ కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించింది' అని తెలిపారు.
- మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పుకొచ్చారు.
- మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో అగా ఖాన్ ఫౌండేషన్ సహకారాన్ని కోరుతున్నట్లు తెలిపారు.

**మూసీ నది పునరుజ్జీవం కోసం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం**



అగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-ఎతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. 'మా వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో అగా ఖాన్ ఫౌండేషన్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. అగా ఖాన్ ఫౌండేషన్ సహకారంతో ఇటీవలే మా శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకున్నాం. అగా ఖాన్ ఫౌండేషన్ కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించింది' అని తెలిపారు. మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో అగా ఖాన్ ఫౌండేషన్ సహకారాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని సీఎం అన్నారు. ప్రస్తుతం ఉన్న మిగతా 2లో

## 22ఏ భూముల సమస్య తీవ్ర రూపం దాల్చింది



- లక్షలాది మంది ప్రజలు రిజిస్ట్రేషన్లు కాక ఇబ్బంది పడుతున్నారన్న రఘునందన్ రావు
- అసెంబ్లీలో మంత్రి పొంగులేటి సమాధానం దాటవేశారని విమర్శ
- కాంగ్రెస్ ప్రభుత్వం బురద చల్లే రాజకీయాలు చేస్తోందని మండిపాటు

తెలంగాణలో 22ఏ నిషేధిత జాబితా భూముల సమస్య తీవ్ర రూపం దాల్చిందని, దీనివల్ల లక్షలాది మంది సామాన్య ప్రజలు రిజిస్ట్రేషన్లు కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మిగతా 2లో

### డీఎస్సీ అక్రమాలపై చంద్రబాబుకు

## వైఎస్ జగన్ మరోసారి ప్రశ్నలు

**దేశ భవిష్యత్తును నిర్మించేది ఇంజనీర్లే: వైఎస్ జగన్**

- ఇంజనీర్స్ డే సందర్భంగా ఇంజనీర్లందరికీ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.
- ఇంజనీరింగ్ అంటే కేవలం భవనాలు, రహదారులు, వంతెనలు నిర్మించడం మాత్రమే కాదని.. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ దేశ భవిష్యత్తును నిర్మించడమని అన్నారాయన.



ఇంజనీర్స్ డే సందర్భంగా ఇంజనీర్లందరికీ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంజనీరింగ్ అంటే కేవలం భవనాలు, రహదారులు, మిగతా 2లో

### నా పీఆర్ఓ, పీఏపై 15 మంది గూండాలు దాడి చేశారు



కాంగ్రెస్ కార్యకర్తల కంటే ఎక్కువ చేస్తున్నారు.. పోలీసులపై కేటీఆర్ ఫైర్

సైఫాబాద్ పోలీస్ స్టేషన్ లో ముసుగులు ధరించిన వ్యక్తులు దాడికి పాల్పడ్డారన్న కేటీఆర్

పీఎస్ బయట, లోపల ఉన్న సీసీటీవీ ఫుటేజీని భద్రపరచాలని డిమాండ్

హైదరాబాద్ లోని సైఫాబాద్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో తన పీఆర్ఓ మహేశ్ మాణిక్య, పీఏ మహేందర్ రెడ్డిపై మిగతా 2లో

### ఈ అద్భుత విజయం ఆంధ్రప్రదేశ్ క్రీడా ఖ్యాతిని

## ప్రపంచస్థాయికి తీసుకెళ్లింది

**దేశ కీర్తిని మరింత పెంచాలి**

- జర్మనీ నుంచి స్విట్జర్లాండ్ వరకూ విస్తరించిన బోడెన్సీ సరస్సులో ఏకంగా 12 కిలోమీటర్ల దూరాన్ని వెట్‌సూట్ లేకుండా ఈదుతూ ప్రపంచ రికార్డు సృష్టించారు.
- ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన పారా స్విమ్మర్‌గా అనితర సాధ్యమైన రికార్డును నమోదు చేసిన గణేష్ మాస్టర్‌కు ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు.



పారా స్విమ్మింగ్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బలగ గణేష్ మాస్టర్ అరుదైన ఘనత సాధించారు. జర్మనీ నుంచి స్విట్జర్లాండ్ వరకూ విస్తరించిన బోడెన్సీ సరస్సులో ఏకంగా 12 కిలోమీటర్ల దూరాన్ని వెట్‌సూట్ లేకుండా ఈదుతూ ప్రపంచ రికార్డు సృష్టించారు. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన పారా స్విమ్మర్‌గా అనితర సాధ్యమైన రికార్డును నమోదు చేసిన గణేష్ మాస్టర్‌కు మిగతా 2లో

### దేశ నిర్మాణంలో

## ఆయన సేవలు చిరస్మరణీయం



- సర్ ఎం. విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఘన నివాళి
- విశ్వేశ్వరయ్య జీవితం స్ఫూర్తిదాయకం
- ఇంజినీర్ల సేవలు దేశ ప్రగతికి కీలకం
- మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్

భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి మిగతా 2లో

### ప్రభుత్వంపై బురద జల్లేందుకు

## అభ్యర్థులను రెచ్చగొడుతున్నాయి

- ప్రైవేటు కోచింగ్ సెంటర్లపై చంద్రబాబు సీరియస్
- నిరుద్యోగులకు గుడ్ న్యూస్.. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో సర్కార్ కీలక నిర్ణయం
- రాజకీయ ప్రయోజనాల కోసమేనని ప్రభుత్వ నిర్ధారణ
- జీవో నెం.9 నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని వెల్లడి
- రాజకీయ కుట్రల్లో భాగస్వాములను చేస్తే సహించేది లేదని స్పష్టీకరణ
- పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులను ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెచ్చగొడుతున్న ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.
- ప్రభుత్వంపై బురదజల్లే లక్ష్యంతో విద్యార్థులను ఆందోళనలకు ఉసిగొల్పుతున్నారని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది.

**జీవో నెం.9 మార్గదర్శకాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**



పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులను ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెచ్చగొడుతున్న ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వంపై బురదజల్లే లక్ష్యంతో విద్యార్థులను ఆందోళనలకు ఉసిగొల్పుతున్నారని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. ఈ మేరకు నిబంధనలకు మిగతా 2లో

### మాజీ మంత్రి

## ఆళ్ల నాని హఠాన్మరణం



- ఏపీ రాజకీయాల్లో తీవ్ర విషాదం నెలకొంది. మాజీ మంత్రి ఆళ్ల నాని(57) గుండెపోటుతో మంగళవారం విశాఖ నివాసంలో కన్నుమూశారు.
- ఏలూరు నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా నెగ్గిన ఆయన.. వైఎస్సార్‌సీపీ హయాంలో వైద్యారోగ్య శాఖ మంత్రిగా పని చేసిన సంగతి తెలిసిందే.

ఏపీ రాజకీయాల్లో తీవ్ర విషాదం నెలకొంది. మాజీ మంత్రి ఆళ్ల నాని(57) గుండెపోటుతో మంగళవారం మిగతా 2లో

## యోగివేమన వర్సిటీలో భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు

### ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డితో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ సుబ్బరామిరెడ్డి



కడప జిల్లా మహి న్యూస్: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కడప యోగివేమన విశ్వవిద్యాలయంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమలాపురం నియోజకవర్గ శాసనసభ్యుడు పుత్త చైతన్య రెడ్డితో కలిసి కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చదిపిరాళ్ల



భూపేష్ సుబ్బరామిరెడ్డి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, విద్యార్థులు, నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో వినాయక చవితి వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ఈ కార్యక్రమంలో తెలుగునాడు విద్యార్థి సమాఖ్య, తెలుగు యువత నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సుజాతకు సన్మానం




రాయచోటి, మహిన్యూస్ సెప్టెంబరు 16 : రామాపురం మండల పరిధిలోని బీసీకాలనీలోని ఎంపీపీ పాఠశాలలో పనిచేస్తున్న పులుపుతూరి సుజాతను మండల విద్యాశాఖ అధికారులు రామకృష్ణుడు, జయచంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుష్రతి నాయక్ ఘనంగా సన్మానించారు. విద్యాశాఖ అధికారి రామకృష్ణుడు మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తీసుకున్న వారికి పాఠశాల పట్ల మరింత బాధ్యత పెరుగుతుందని తెలిపాడు. మరొక మండల విద్యాశాఖ అధికారి జయచంద్ర మాట్లాడుతూ ఈ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు నిరంతర శ్రమ, పట్టుదల వల్ల ఈ అవార్డు దక్కిందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నృతి నాయక్ మాట్లాడుతూ మా పాఠశాలకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం నాకు ఎంతో గర్వకారణంగా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ యు ఎస్ రామచంద్ర మాట్లాడుతూ గ్రామంలో గల ప్రైవేటు పాఠశాలకు వెళ్లే విద్యార్థులను కూడా ఈ 2027 అకాడమిక్ సంవత్సరానికి ఈ పాఠశాలలో చేర్పవలసిందిగా తల్లిదండ్రుల కమిటీకి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్టీయు నాయకులు గోపి, మధుసూదన్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 19న కడపలో 5కే రెడ్ రన్

### హెచ్ఐవీ, ఎయిడ్స్, లైంగిక వ్యాధులపై అవగాహన కోసం నిర్వహణ




కడప జిల్లా, మహి న్యూస్ తేదీ: 16-09-2026: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆధ్వర్యంలో హెచ్ఐవీ, ఎయిడ్స్, లైంగిక వ్యాధులపై యువతలో అవగాహన కల్పించేందుకు 5కే రెడ్ రన్ నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. సెప్టెంబర్ 19న ఉదయం 5.30 గంటలకు కడప నగరంలోని కోటిరెడ్డి సర్కిల్ నుంచి 5కే రెడ్ రన్ ప్రారంభమై జీహెచ్ఎం కళాశాల మైదానం వరకు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు చెందిన 17 నుంచి 25 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు పాల్గొననున్నారు. రెడ్ రన్‌లో పాల్గొనే యువకులకు మొదటి బహుమతిగా రూ.10,000, రెండో బహుమతిగా రూ.7,000 అందించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఎంపికైన విజేతలను సెప్టెంబర్ 29న నిర్వహించే కార్యక్రమంలో సత్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, విశ్వవిద్యాలయాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ అధికారుల ద్వారా గూగుల్ ఫారం లింక్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వైవీయూ డాక్టర్ సుబ్బయ్య (9493372743), డాక్టర్ పి. నాగరాజు (9052038569), జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం సంబంధిత అధికారులు, పి.వి. ప్రసాద్ (9995550368)ను సంప్రదించాలని కోరారు.

## జిల్లాలో పరిశ్రమల స్థాపనను మరింతగా ప్రోత్సహించేలా పెట్టుబడిదారులకు అవసరమైన సహకారం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు.



కడప, మహి న్యూస్ సెప్టెంబర్ 16: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి బుధవారం కలెక్టరేట్ లోని ఇన్వెస్ట్ కడప బ్లాక్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా బ్లాక్‌లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, పెట్టుబడిదారులకు అందిస్తున్న సేవలు, వివిధ పారిశ్రామిక ప్రతిపాదనల పురోగతిని ఆయన పరిశీలించారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణాన్ని కల్పించడంతో పాటు, పెట్టుబడిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ అనుమతులు, శాఖల సమన్వయంతో అందుతున్న సేవలపై



కలెక్టర్ సంబంధిత అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పెట్టుబడిదారులను మరింతగా ప్రోత్సహించేలా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేసి, స్థానికంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఇన్వెస్ట్ కడప ద్వారా జిల్లాకు మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు చేపడుతున్న చర్యలను మరింత విస్తృతం చేయాలని కలెక్టర్ సూచించారు. పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వ పథకాలు, ప్రోత్సాహకాలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై సమగ్ర సమాచారం అందించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాన్ ఇర్విన్, ఇన్వెస్ట్ కడప సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హోటళ్లు, రెస్టారెంట్లలో తప్పనిసరి సర్వీస్ ఛార్జీ వసూలు చేయరాదు..!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి వినియోగదారుల ఇష్ట ప్రకారమే చెల్లింపు ఉండాలి



కడప, మహి న్యూస్ సెప్టెంబర్ 16: హోటళ్లు, రెస్టారెంట్లు, కేఫ్‌లు తదితర సంస్థల్లో వినియోగదారుల నుంచి తప్పనిసరిగా సర్వీస్ ఛార్జీ వసూలు చేయరాదని.. వినియోగదారుల హక్కులను కాపాడేందుకు కేంద్ర వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ జారీ చేసిన నిబంధనలను సంబంధిత సంస్థలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సూచించారు. 2022 జూలై 4న కేంద్ర వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ హోటళ్లు, రెస్టారెంట్లలో సర్వీస్ ఛార్జీ వసూలుకు సంబంధించి స్పష్టమైన నిబంధనలు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. సర్వీస్ ఛార్జీకి సంబంధించిన నిబంధనలపై హోటళ్లు, రెస్టారెంట్లు, కేఫ్‌ల నిర్వాహకులకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను కేంద్రం కోరిందని కలెక్టర్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తిస్తే తగిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు పేర్కొన్నారు. వినియోగదారులపై అనవసరమైన రుసుములు వేయకుండా, బిల్లింగ్‌లో పూర్తి పారదర్శకత పాటించాలని సూచించారు. హోటళ్లు, రెస్టారెంట్లు తమ బిల్లుల్లో సర్వీస్ ఛార్జీని ముందుగానే కలిపి వసూలు చేయరాదని తెలిపారు. వినియోగదారుడు స్వచ్ఛందంగా చెల్లిస్తే తప్ప, సర్వీస్ ఛార్జీని తప్పనిసరి చేయకూడదన్నారు. సర్వీస్ ఛార్జీ పేరుతో కాకుండా ఇతర పేర్లతో వసూలు చేసినా, అది సర్వీస్ ఛార్జీ కిందకే వస్తుందని తెలిపారు. సర్వీస్ ఛార్జీ చెల్లించలేదనే కారణంతో వినియోగదారుడిని హోటల్ లేదా రెస్టారెంట్‌లోకి అనుమతించకుండా ఉండటం, సేవలు అందించకపోవడం వంటి చర్యలకు పాల్పడరాదని స్పష్టం చేశారు. వినియోగదారుడు ఏ సేవకు ఎంత చెల్లించాలో బిల్లులో స్పష్టంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే సర్వీస్ ఛార్జీకి బదులుగా 'సిబ్బంది సంక్షేమ రుసుము', 'ఉద్యోగుల సంక్షేమ రుసుము', 'సర్వీస్ ఫీజు', 'హాస్పిటాలిటీ ఛార్జీ' వంటి పేర్లు పెట్టి తప్పనిసరిగా డబ్బు వసూలు చేసినా, దానిని సర్వీస్ ఛార్జీగానే పరిగణిస్తామని తెలిపారు. పేరు మార్చినంత మాత్రాన నిబంధనల నుంచి తప్పించుకునే అవకాశం లేదన్నారు. సర్వీస్ ఛార్జీని ఆహార బిల్లులో కలిపి, దానిపై వస్తు సేవల పన్ను విధించకూడదని కూడా నిబంధనల్లో స్పష్టం చేసినట్లు తెలిపారు. వినియోగదారులు తమకు ఇచ్చే బిల్లును జాగ్రత్తగా పరిశీలించాలని, అదనంగా ఏదైనా రుసుము వసూలు చేస్తున్నారా లేదా అన్నది గమనించాలని సూచించారు. వినియోగదారుల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు నిబంధనలను పాటిస్తూ వినియోగదారులకు స్పష్టమైన బిల్లులు ఇవ్వాలని, ఎలాంటి బలవంతపు సర్వీస్ ఛార్జీ వసూలు చేయరాదని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి స్పష్టం చేశారు.

## పరిశుభ్రమైన జిల్లా మనందరి లక్ష్యం

## స్వచ్ఛతే సేవ!...

మదనపల్లె, మహి న్యూస్, సెప్టెంబర్ 16: స్వచ్ఛతే సేవ!...పరిశుభ్రమైన జిల్లా మనందరి లక్ష్యం కావాలి. జిల్లాలో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు నిర్వహించనున్న స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం మదనపల్లె కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళిక రూపొందించి, ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని సూచించారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలతో పాటు అన్ని గ్రామీణ ప్రాంతాల్లో వివిధ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో పాటు పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు.

### ఐదు ప్రధాన అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు

పరిశుభ్రత లక్ష్య ప్రాంతాల రూపాంతరం : చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రమైన ప్రాంతాలుగా తీర్చిదిద్దాలి.

స్వచ్ఛ పాఠశాల: పాఠశాలల్లో పరిశుభ్రత, పారిశుధ్యంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి.

సఫాయి మిత్ర సురక్ష: పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఆరోగ్య పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.

స్వచ్ఛత కోసం ప్రజల భాగస్వామ్యం: ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, వివిధ సంఘాలను భాగస్వామ్యం చేసి స్వచ్ఛత కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి.

స్వచ్ఛతా సే సమృద్ధి -- వ్యర్థాల నుంచి సంపద: వ్యర్థాలను సమర్థవంతంగా వినియోగించడం, వాటి ద్వారా ఆర్థిక విలువను



సృష్టించడం, వ్యర్థాల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టాలి.

### సెప్టెంబర్ 17న ప్రజల భాగస్వామ్యంతో ప్రారంభం

ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 17 నుంచి నెల రోజుల పాటు వివిధ స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహించాలని, కార్యక్రమాల అమలును అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వచ్ఛతే సేవ.. పరిశుభ్రమైన జిల్లా మనందరి బాధ్యత అనే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, ఈ సందర్భంగా 17న ప్రజలు తమ ఇళ్లను శుభ్రం చేసుకుని, దీపం వెలిగించి స్వచ్ఛత కోసం సంకల్పం తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మదనపల్లె, బి కొత్తకోట, పుంగనూరు మున్సిపల్ కమిషనర్లు ప్రమీల, రమాదేవి మధుసూదన్ రెడ్డి, డిపిఓ రాధమ్మ, మున్సిపల్, పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వెలిగల్లు ప్రాజెక్ట్ కుడి కాలువపై రైతులకు అధికారిక హెచ్చరిక

### కాలువకు గండ్లు కొట్టడం, రంధ్రాలు చేయడం, నీటిని అనధికారికంగా మళ్లించడం నిషేధం

గాలివీడు: సెప్టెంబర్16(మహి న్యూస్ ): వెలిగల్లు ప్రాజెక్ట్ కుడి కాలువ ద్వారా సాగునీటి సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు రైతులు పూర్తి సహకారం అందించాలని నీటిపారుదల శాఖ అధికారులు కోరారు. కాలువ గట్లకు నష్టం కలిగించడం, గండ్లు కొట్టడం, రంధ్రాలు చేయడం లేదా అనుమతి లేకుండా నీటిని మళ్లించడం వంటి చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. రైతులు తమ పొలాలకు నీటిని మళ్లించుకునే క్రమంలో కాలువ గట్లను తవ్వడం, పైపులు ఏర్పాటు చేయడం, తాత్కాలిక అడ్డంకులు నిర్మించడం వంటి చర్యలకు పాల్పడకూడదని సూచించారు. ఇలాంటి చర్యల వల్ల కాలువ నిర్మాణానికి నష్టం కలగడంతో పాటు నీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడి దిగువ ప్రాంతాల రైతులకు సాగునీరు అందక ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు.

### భారీ యంత్రాలతో కాలువ గట్లపై పనులు వద్దు

కాలువ గట్లపై లేదా కాలువకు సమీపంలో జేసీబీలు, ట్రాక్టర్లు, ఇతర భారీ యంత్రాలతో పనులు చేపట్టేటప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. కాలువ గట్లను బలహీనపరిచే విధంగా మట్టి తవ్వకాలు, నిర్మాణ పనులు చేపట్టకూడదన్నారు.

సమస్య కనిపిస్తే అధికారులకు సమాచారం అందచేసి సహకరించాలని కోరారు.

కాలువలో గండి, లీకేజీ, గట్టు దెబ్బతినడం, నీటి ప్రవాహానికి అడ్డంకి లేదా అనధికారికంగా నీటిని మళ్లించడం వంటి ఘటనలు కనిపిస్తే రైతులు వెంటనే సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.



నీటి పంపిణీ విషయంలో రైతులు పరస్పరం సహకరించుకోవాలని, అధికారుల సూచనలు మరియు నీటి విడుదల షెడ్యూల్‌కు అనుగుణంగా సాగునీటిని వినియోగించుకోవాలని అధికారులు తెలిపారు. సమస్యలు తలెత్తినప్పుడు స్వయంగా కాలువ నిర్మాణాన్ని మార్చకుండ అధికారులకు తెలియచేయండి అన్నార్ను

గాలివీడు: సెప్టెంబర్16(మహి న్యూస్ ):

కాలువకు గండ్లు కొట్టడం, రంధ్రాలు చేయడం, నీటిని అనధికారికంగా మళ్లించడం నిషేధం

వెలిగల్లు ప్రాజెక్ట్ కుడి కాలువ ద్వారా సాగునీటి సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు రైతులు పూర్తి సహకారం అందించాలని నీటిపారుదల శాఖ అధికారులు కోరారు. కాలువ గట్లకు నష్టం కలిగించడం, గండ్లు కొట్టడం, రంధ్రాలు చేయడం లేదా అనుమతి లేకుండా నీటిని మళ్లించడం వంటి చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. రైతులు తమ పొలాలకు నీటిని మళ్లించుకునే క్రమంలో కాలువ గట్లను తవ్వడం, పైపులు ఏర్పాటు చేయడం, తాత్కాలిక అడ్డంకులు నిర్మించడం వంటి చర్యలకు పాల్పడకూడదని సూచించారు. ఇలాంటి చర్యల వల్ల కాలువ నిర్మాణానికి నష్టం కలగడంతో పాటు నీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడి దిగువ ప్రాంతాల రైతులకు సాగునీరు అందక ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు.

భారీ యంత్రాలతో కాలువ గట్లపై పనులు వద్దు

కాలువ గట్లపై లేదా కాలువకు సమీపంలో జేసీబీలు, ట్రాక్టర్లు, ఇతర భారీ యంత్రాలతో పనులు చేపట్టేటప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. కాలువ గట్లను బలహీనపరిచే విధంగా మట్టి తవ్వకాలు, నిర్మాణ పనులు చేపట్టకూడదన్నారు. సమస్య కనిపిస్తే అధికారులకు సమాచారం అందచేసి సహకరించాలని కోరారు. కాలువలో గండి, లీకేజీ, గట్టు దెబ్బతినడం, నీటి ప్రవాహానికి అడ్డంకి లేదా అనధికారికంగా నీటిని మళ్లించడం వంటి ఘటనలు కనిపిస్తే రైతులు వెంటనే సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. నీటి పంపిణీ విషయంలో రైతులు పరస్పరం సహకరించుకోవాలని, అధికారుల సూచనలు మరియు నీటి విడుదల షెడ్యూల్‌కు అనుగుణంగా సాగునీటిని వినియోగించుకోవాలని అధికారులు తెలిపారు. సమస్యలు తలెత్తినప్పుడు స్వయంగా కాలువ నిర్మాణాన్ని మార్చకుండ అధికారులకు తెలియచేయండి అన్నారు.

## పెద్దూరులో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అభ్యంతరం

### గాలివీడు పట్టణంలోకి 1, 2, 3 పోలింగ్ కేంద్రాలను మార్చాలని బీజేపీ నాయకుల విజ్ఞప్తి

గాలివీడు: సెప్టెంబర్16(మహి న్యూస్ ): ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా గాలివీడు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించిన క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ కార్యక్రమంలో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై బీజేపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గాలివీడు పెద్దూరులోని ఉర్దూ పాఠశాలలో 1, 2, 3 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడంపై బీజేపీ సీనియర్ నాయకులు రేవనూరు రాజకుమార్, మండల పార్టీ అధ్యక్షుడు చిరసాని హరినాథ్‌రెడ్డి అధికారుల



దృష్టికి తీసుకెళ్లారు. మండల కేంద్రంలో దిబ్బల బడి, బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాలతో పాటు చక్కవాండ్లపల్లె పాఠశాలలు అందుబాటులో ఉన్నప్పటికీ పెద్దూరు ఉర్దూ పాఠశాలలో మూడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం ఎందుకని వారు ప్రశ్నించారు. పెద్దూరులో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల గాలివీడు పట్టణ ప్రజలకు ఓటు వేసేందుకు దూరం పెరిగి, ఓటింగ్‌పై ఆసక్తి తగ్గే అవకాశం ఉందని నాయకులు పేర్కొన్నారు. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని గాలివీడులోని 1, 2, 3 పోలింగ్ కేంద్రాలను తిరిగి గాలివీడు పట్టణ పరిధిలోకి మార్చాలని ఎంపీడీవో దామోదర్‌రెడ్డికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు ఉల్లితుల ప్రసాద్, అంగడి శ్రీనివాసులు, కోశాధికారి సురేంద్ర, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పార్నపల్లి రమేష్, పసుపులేటి మణికుమార్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
epaper: https://epaper.mahinewsindia.com

## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సాదర వీడ్కోలు

తిరుపతి, మహి న్యూస్, సెప్టెంబర్ 16: తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా పట్టు వస్త్రాల సమర్పణకు జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన రెండు రోజుల జిల్లా పర్యటన ముగించుకుని బుధవారం సాయంత్రం ఎస్ వీ అగ్రికల్చరల్ యూనివర్సిటీ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ నుండి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎం జయకృష్ణ, ఎమ్మెల్సీ బి.కళ్యాణ్ చక్రవర్తి, తిరుపతి, చంద్రగిరి, వెంకటగిరి, గూడూరు, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, చిత్తూరు, పూతలపట్టు, పలమనేరు శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, కే రామకృష్ణ, పాశిం సునీల్ కుమార్, బొజ్జల సుధీర్ రెడ్డి, నెలవల విజయశ్రీ, గురజాల జగన్ మోహన్, కే మురళి మోహన్, ఎన్ అమరనాథ్ రెడ్డి, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, ఏపీ స్టేట్ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ ఎం.సుగుణమ్మ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ జి నరసింహ యాదవ్, శాప్ చైర్మన్ ఏ రవి నాయుడు, ఏపీ హస్తకళల చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, ఏపీ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, ఎస్ వి బిసి చైర్మన్ బి.శ్రీధర్ వర్మ, తాతయ్య గుంట గంగమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మహేష్ యాదవ్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు రాష్ట్ర ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు పలికారు.

## యువతకు విస్తృత ఉద్యోగ అవకాశాల కల్పనే లక్ష్యం

### ఓర్వకల్లులో భారీ పెట్టుబడులకు చర్యలు

### సెమీకండక్టర్, ఫుడ్ పార్క్ పరిశ్రమలకు ప్రోత్సాహం - మంత్రి టీజీ భరత్

కర్నూలు, సెప్టెంబర్ 16: (మహి న్యూస్): యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖల మంత్రి టీజీ భరత్ తెలిపారు. కర్నూలు నగరంలోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన జాబ్ మేళాను ఎంపీ బస్తీపాటి నాగరాజుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి అనుకూల వాతావరణం కల్పిస్తూ భారీ పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని చెప్పారు. రూ.13.5 లక్షల కోట్ల పెట్టుబడులకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం లభించిందని, పార్ట్నర్‌షిప్ సమ్మిట్‌లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని తెలిపారు. ఈ పెట్టుబడులు కార్యరూపం దాల్చితే పరిశ్రమల ఏర్పాటుతో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

### ఓర్వకల్లుకు రూ.50 వేల కోట్ల పెట్టుబడుల లక్ష్యం

కర్నూలు జిల్లా వనరులు, భౌగోళిక అనుకూలతలను సద్వినియోగం చేసుకుని ఓర్వకల్లు ప్రాంతానికి సుమారు రూ.50 వేల కోట్ల పెట్టుబడులు తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ఐఎస్ఎం విధానం కింద అవసరమైన అనుమతులు, అనుమతుల ప్రక్రియ పూర్తయితే ఓర్వకల్లులో సుమారు రూ.23 వేల కోట్ల పెట్టుబడితో సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. దీనివల్ల ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఓర్వకల్లులో రిలయన్స్ సంస్థ ఆధ్వర్యంలో పరిశ్రమ ఏర్పాటుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని మంత్రి చెప్పారు. సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపి కర్నూలు జిల్లాలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించినట్లు తెలిపారు. రిలయన్స్ ఆధ్వర్యంలో ఓర్వకల్లులో మరో ఫుడ్ పార్క్ ఏర్పాటుకు చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

### నైపుణ్యాలను పెంచుకోవాలి

కర్నూలు జిల్లాకు విమాన శిక్షణ కేంద్రాలు కూడా అందుబాటులోకి వచ్చాయని మంత్రి తెలిపారు. జిల్లాలోని యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని పైలట్ శిక్షణ పొందాలని సూచించారు. పోటీ ప్రపంచంలో ఉద్యోగాల కోసం ఎదురుచూడటంతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాలని యువతకు సూచించారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా అందుబాటులోకి వచ్చే ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి చెప్పారు. మౌలిక వసతుల అభివృద్ధితో పాటు పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలను పెంచేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కర్నూలు జిల్లాను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసి స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి, కళాశాల డీన్ శౌరుల్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ఖచ్చితంగా అమలు చేయాలి

నంద్యాల, మహి న్యూస్, సెప్టెంబర్ 16: కేంద్ర ప్రభుత్వ పథకాల అమలును మరింత సమర్థవంతంగా చేపట్టి, వాటి ప్రయోజనాలు అర్హులైన ప్రజలకు సకాలంలో అందేలా చూడాలని, పథకాల అమలుకు నిధులను సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల పార్లమెంటు సభ్యురాలు, జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ చైర్మన్ బైరెడ్డి శబరి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్ లో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ (దిశ) సమావేశంలో ఎంపీ బైరెడ్డి శబరి, ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిల ప్రియ, జిల్లా పరిషత్ సీఈఓ ఆర్.సుధాకర్ రెడ్డి, డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తదితర అధికారులతో కలిసి పాల్గొన్నారు. జిల్లా పరిధిలో ?? శాఖల వారీగా అభివృద్ధి కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో సాధించిన పురోగతి, ఎదురవుతున్న సమస్యలపై సమగ్రంగా చర్చించారు. విద్య, వైద్యం, రహదారులు, నీటి వనరులు, పశు సంవర్ధక శాఖ తదితర కీలక శాఖల్లో అమలవుతున్న కార్యక్రమాలను శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ శబరి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలును మరింత సమర్థవంతంగా చేపట్టి, అర్హులైన ప్రజలకు సకాలంలో ఫలాలు అందేలా చూడాలన్నారు. శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేసుకుంటూ, త్రైమాసిక సమీక్షల ద్వారా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఇప్పటివరకు సాధించిన లక్ష్యాలు, పెండింగ్ పనులు, ఆలస్యానికి గల కారణాలను విశ్లేషించి తగిన పరిష్కార మార్గాలు చూపాలని కోరారు. ప్రజాప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యంతో జిల్లా సమగ్ర అభివృద్ధికి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాలని, ప్రతిపాదనలను సిద్ధం చేయాలని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వ్యవసాయం, ఉద్యానవన, పశుసంవర్ధక, భూ రికార్డులు, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్యం, సమగ్ర శిక్ష, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ , ఆర్‌అండ్ బి, విద్యుత్, పౌర సరఫరాలు, స్కిల్ డెవలప్‌మెంట్, పరిశ్రమలు, సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, మున్సిపల్ తదితర 70కి పైగా శాఖల తీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రాయోజిత పథకాల కింద మొదటి త్రైమాసికంలో కేటాయించిన నిధుల్లో 82 శాతం వినియోగించినట్లు తెలిపారు. మిగిలిన నిధులను కూడా నిర్ణీత గడువులోగా పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆదేశించారు.

### పాల్గొన్న ముఖ్య అంశాలు:

పీఎం-శ్రీ & పీఎం-జన్‌మన్ : పీఎం-శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, క్రీడా మైదానాల పనులను వేగవంతం చేయాలి. పీఎం-జన్‌మన్ కింద చేపట్టే రహదారులు, హాస్టళ్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలను గడువులోగా పూర్తి చేయాలి.

సిఎస్ఆర్ & విచారణలు: కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల ప్రతిపాదనలను త్వరితగతిన సిద్ధం చేయాలి. నందికొట్కూరు మెడికల్ అండ్ హెల్త్ శాఖకు సంబంధించిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

మౌలిక వసతులు: అనాథ శరణాలయాలు, అంగన్వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరచడంతో పాటు గడివేముల నుంచి నందికొట్కూరు వెళ్లే మార్గంలో కేసీ కెనాల్ రోడ్డు మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ.. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో కేంద్ర ప్రభుత్వ పథకాల నిధుల పూర్తి వినియోగానికి అధికారులు కృషి చేయాలన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న ఏబీఐపీ, ఎన్ఏఐపీ కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.

## రూ.40 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

### పెద్దపాడులో వెటర్నరీ ఆసుపత్రి నుంచి జెడ్పీ ఉన్నత పాఠశాల వరకు రహదారి నిర్మాణం

### పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



కర్నూలు, సెప్టెంబర్ 16: (మహి న్యూస్): కల్లూరు అర్బన్ 36వ వార్డు పరిధిలోని పెద్దపాడు గ్రామంలో రూ.40 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి భూమిపూజ చేశారు. పెద్దపాడు గ్రామంలోని వెటర్నరీ ఆసుపత్రి నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు ఈ బీటీ రోడ్డు నిర్మించనున్నారు. రహదారి నిర్మాణంతో గ్రామస్థులు, విద్యార్థులు, వాహనదారులకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, టీడీపీ నాయకులతో రహదారి నిర్మాణ పనుల వివరాలను ఎమ్మెల్యే తెలుసుకున్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ శాఖ డీఈ మనోహర్ రెడ్డి, రెడ్డిగారి తిరుమలేశ్వర రెడ్డి, రెడ్డిగారి లోకేశ్వర రెడ్డి, పరమేశ్వర రెడ్డి, సుబ్బారెడ్డి, పెద్ద బీచుపల్లి, చిన్న బీచుపల్లి, ఏ. నాగలాపురం గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు సుబ్బారెడ్డి, వేదాంతం రెడ్డి, నరసింహ, నబీ సాబ్, నడిపన్న తదితరులు పాల్గొన్నారు.



## తాగునీటి పథకాల పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు, మహి న్యూస్, సెప్టెంబర్,16: జిల్లాలో జల్ జీవన్ మిషన్ (జేజేఎం) కింద మంజూరైన అన్ని రకాల తాగునీటి సరఫరా పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన జిల్లా నీరు మరియు పారిశుద్ధ్య మిషన్ (డిడబ్ల్యూఎస్ఎమ్) కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ సురక్షితమైన పైప్‌లైన్ తాగునీరు అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. జిల్లాలో నీటి ఎద్దడి ఏర్పడే ప్రాంతాల్లో ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అవసరమైన ప్రాంతాల్లో బోర్‌వెల్‌ల లోతు పెంపు, శుభ్రపరిచే పనులు, పంపుసెట్లు, పంపింగ్ మెయిన్లు, విద్యుత్ సరఫరా, జీఐ పైపుల ఏర్పాటు వంటి పనులను ప్రాధాన్యతతో చేపట్టాలని తెలిపారు. జేజేఎం 2.0 లో భాగంగా చేపడుతున్న పునరుద్ధరణ, పునర్వ్యవస్థీకరణ పనులను వేగవంతం చేసి 'హర్ ఘర్ జల్ లక్ష్యాన్ని సాధించాలన్నారు.

### ముఖ్య ఆదేశాలు

### - సమీక్షా ముఖ్యాంశాలు:

గడువు - నాణ్యతా ప్రమాణాలు: మంజూరైన సింగిల్ విలేజ్, మల్టీ విలేజ్ స్కీముల పనుల్లో జాప్యం జరగకూడదు. తాగునీటి పైపులైన్లు, ట్యాంకుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలి. నిర్లక్ష్యం వహించే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు ఉంటాయి.

శాఖల సమన్వయం: గ్రామీణ నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్), పంచాయతీరాజ్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేసి భూసేకరణ సమస్యలు, ఇతర అంతరాయాలను వెంటనే అధిగమించాలి. విద్యుత్ కనెక్షన్లు, అనుమతులు, బిల్లుల చెల్లింపులను త్వరితగతిన పూర్తి చేయాలి.

ఆఫ్‌లైన్ నమోదు - నిరంతర పర్యవేక్షణ: మొబైల్ సిగ్నల్ అందుబాటులో లేని ప్రాంతాల్లో తాగునీటి సరఫరా, ట్యాంకర్ ట్రిప్పుల వివరాలను ఆఫ్‌లైన్‌లో నమోదు చేసి నిరంతరం పర్యవేక్షించాలి.

నీటి నాణ్యత & డిజిటల్ అప్‌డేట్స్: పాఠశాలలు, అంగన్‌వాడీలు, హాస్టళ్లలో నీటి నాణ్యత పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహించి, ఆ వివరాలను పిఆర్ వన్, జల్‌మిత్ర వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలి.

పాని సమితులు క్రియాశీలత: గ్రామస్థాయిలోని విలేజ్ వాటర్ అండ్ శానిటేషన్ కమిటీలు (విడబ్ల్యూఎస్సీ) ప్రతి నెల సమావేశాలు నిర్వహించి, ఆ మినిట్స్‌ను 'ఈ-గ్రామ్ స్వరాజ్' పోర్టల్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలి. అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్డి సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలి. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పరిషత్ సీఈఓ రవికుమార్ నాయుడు, జిల్లా పంచాయతీ అధికారి కె. సుధాకర్ రావు, డ్వామా పిడి ఏ. రవికుమార్, డిఎమ్‌హెచ్‌ఓ నాగ శశిభూషణ రెడ్డి, ఆఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కె. విజయ కుమార్, ఐసీడీఎస్ పిడి వెంకటేశ్వరి, డిఈఓ లక్ష్మీనారాయణ, జల వనరుల శాఖ అధికారి పి. విజయ్ కుమార్ రెడ్డి, ఏపీఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ అమీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో రాష్ట్ర ముఖ్యమంత్రి మీడియా సమావేశం

తిరుమల, మహి న్యూస్ , సెప్టెంబర్ 16 : రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో గల సుధర్మ సమావేశ మందిరంలో మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్య ప్రసాద్, టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, జిల్లా కలెక్టర్ డాక్టర్ వేంకటేశ్వర్, టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, టిటిడి జేఈవోలు డా ఎ. శరత్, గోపీనాథ్ ,ఎస్పీ సుబ్బరాయుడు, సివిఎస్వో కే వి మురళీకృష్ణ ఇతర ప్రజా ప్రతినిధులు, టీటీడీ బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### మీడియా సమావేశంలోని ముఖ్యాంశాలు

తిరుపతి రైల్వే స్టేషన్ నుంచి బస్టాండ్ వరకూ లింక్ చేసేలా స్కైవాక్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఉంది

త్వరలోనే కేంద్ర సహకారంతో ఈ ప్రాజెక్టు చేపడతాం.

తిరుపతి లో ఇటీవల సేకరించిన 50 ఎకరాల్లో మల్టీస్టోరేడ్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం.

ఉద్యోగులకు ఇంటి జాగాల కు సంబంధిచి. మౌలిక సదుపాయాలు కల్పనకు రూ.230 కోట్లు వ్యయం అవుతుంది.

త్వరలోనే తిరుపతిని వివిధ హైవేలకు కనెక్టు చేసేలా కార్యాచరణ చేపడతాం

తిరుపతి కేంద్రంగా పెద్ద ఎత్తున ఎకనామిక్ యాక్టివిటీ జరగాలి.

శ్రీవారిని దర్శించుకోడానికి వచ్చే వారితో తిరుమల తిరుపతి సర్వీస్ హబ్‌గా మారుతుంది

తిరుమలతో పాటు తిరుపతిలోనూ శ్రీవారి బ్రహ్మోత్సవాలు వైభవం కనపడాలి.

ఆధ్యాత్మికంగా ప్రజల్ని కలిపేందుకు ఈ ఉత్సవాలు అత్యంత కీలకం.

తిరుమలలో జరిగే కల్యాణాలకు అత్యంత విశిష్టత ఉంటుంది.

వెడ్డింగ్ డెస్టినేషన్‌గా తిరుపతిని మార్చాలన్నది మా ఆలోచన

తిరుపతి, తిరుమల అంతా నెట్‌జీరో కాన్సెప్ట్ విధానంలోనే కార్యకలాపాలు నిర్వహించాలి

సౌర, పవన విద్యుత్ తో పాటు బ్యాటరీ స్టోరేజి ద్వారా విద్యుత్ ఉత్పత్తి జరగాలి

ప్రతీ టీటీడీ భవనంపైనా సౌరవిద్యుత్ ప్యానళ్లు ఏర్పాటు చేయాలని సూచిస్తున్నా

ప్రస్తుతం కోటి యూనిట్లు ఉత్పత్తి చేస్తుంటే 10 కోట్ల యూనిట్లు టీటీడీ వినియోగిస్తోంది

ఉత్పత్తి అయ్యే వ్యర్థాలు సర్క్యులర్ ఎకానమీకి వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలి

పర్యావరణాన్ని కాపాడుకునేలా జీరో వేస్ట్ విధానం అమలు కావాలి. ఓ మోడల్ గా తిరుమల అభివృద్ధి కావాలి.

దేశంలోని అన్ని దేవాలయాల కంటే తిరుమల తిరుపతి అత్యంత పరిశుభ్రంగా చక్కటి నిర్వహణలో ఉంది

2300 ఏళ్ల నుంచి ఉన్న ఈ దేవాలయం ప్రపంచంలోనే అత్యుత్తమ దేవాలయంగా ఉండాలి

అత్యంత సేవాభావంతో నిర్వహిస్తున్నాం కాబట్టే దేశవ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా భక్తులు ఇక్కడికి వస్తున్నారు.

టిటిడిలో ఎస్వీ అన్నదానం ట్రస్ట్ కు దాదాపు రూ.3,165 కోట్లు కార్పస్ ఫండ్ ఉంది. భవిష్యత్తులో అన్నప్రసాదాలు మరింత మెరుగ్గా అందించేలా చర్యలు

అదేవిధంగా, ప్రాణదానం ట్రస్ట్ క్రింద రోగులకు మరింత నాణ్యమైన వైద్య సేవలు. స్విమ్స్, బర్డ్, రుయా, సెంట్రల్ హాస్పిటల్, కార్డియాలజీ ఆసుపత్రులను అనుసంధానం చేసే దిశగా అధికారులకు సూచించాం. వీటితో పాటు మానవ సేవయే మాధవ సేవ అన్నట్లు శ్రీవారి వైద్య సేవలను విరివిగా అందించేలా పటిష్ట చర్యలు చేపట్టాం. నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్ తో సమన్వయం చేసుకునేలా తిరుపతిలో అరవిందో, క్యాన్సర్ ఆసుపత్రులను అనుసంధానం చేసేలా చర్యలకు సూచించాం.

అదేవిధంగా, శ్రీవారి సేవలో కల్చరల్ ప్రోగ్రాంలు, కల్చరల్ వింగ్ లను ఏర్పాటు చేయమన్నాం.

టిటిడి విద్యాసంస్థల్లో ముఖ్యంగా పాలిటెక్నిక్ కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేసి ఉపాధికి శిక్షణ

వృక్ష గోవిందం కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటే కార్యక్రమంను రూపొందించామన్నాం.

తిరుపతిని ఆధ్యాత్మిక హబ్ గా మార్చేలా ప్రణాళికలు.

దాదాపు 5 వేల ఆలయాలను నిర్మాణం, ఉన్న ఆలయాలకు అవసరమైన చోట పునర్ నిర్మాణం చేసేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించాం.

శిష్ట రక్షణ- దుష్ట శిక్షణ అనేది స్వామివారే చూసుకుంటారు.

టిటిడి ఆధ్వర్యంలో ఉన్న 65 ఆలయాలను ఏ బీ సీ కేటగిరీలుగా విభజించి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయమన్నాం. అదేవిధంగా, శ్రీవారి ఆస్తులు, ఆభరణాలు, బంగారం, నిధులు, భూములు ఇలా అన్ని వివరాలు ఆన్ లైన్ లో ఉంచేలా చర్యలకు ఆదేశం.

మారిషస్, న్యూజిలాండ్ లాంటి దేశాల్లో శ్రీవారి ఆలయాలు నిర్మించాలని అడుగుతున్నారు. దీని గురించి కూడా ఆలోచన చేస్తున్నాం.

దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ శ్రీవారి ఆలయాలు నిర్మించాలని కోరుతున్నారు

వచ్చే ఏడాదికి సోమశిలకు, ఆపై కండలేరు బాలాజి సాగర్‌కు నీరు తీసుకొస్తాం. వచ్చే ఏడాదికి కళ్యాణి డ్యామ్ కు కూడా నీటిని తరలిస్తాం

ఓ మారు తీవ్ర వర్షాభావం కారణంగా దేవాలయం మూసివేయాలన్న ప్రతిపాదన వచ్చింది.

కళ్యాణి డ్యామ్ నుంచి పైపులైన్‌ను వంద రోజుల్లో వేసి తిరుమలకు నీరు తరలించాం.

## జర్నలిస్టుల ప్రతిభకు రాష్ట్ర ప్రభుత్వ పురస్కారం

విజయవాడ, మహి న్యూస్, సెప్టెంబరు 16 : జర్నలిజం రంగంలో విశేష సేవలందిస్తూ, వృత్తిపరమైన ప్రతిభను కనబరిచిన పాత్రికేయులను ప్రోత్సహించి, వారి సేవలను గుర్తించి గౌరవించేందుకు 2025 సంవత్సరానికి 12 విభాగాల్లో ఉత్తమ జర్నలిస్టు అవార్డులు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ అవార్డులకు అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు ఆయా విభాగాలకు చెందిన జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన జర్నలిస్టులు తమ దరఖాస్తులను 2026 సెప్టెంబరు 28వ తేదీ సాయంత్రం 5.00 గంటల్లోగా కింది చిరునామాకు పంపించాలని ఆయన సూచించారు.

డైరెక్టర్, సమాచార పౌరసంబంధాల శాఖ, 2వ అంతస్తు, ఎన్టీఆర్ పరిపాలన భవనం,పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్, విజయవాడ -- 520013.

### కమిటీ విచక్షణాధికారంతో ఎంపిక చేసే పురస్కారాలు

కింది మూడు పురస్కారాలకు జర్నలిస్టుల నుంచి ప్రత్యేకంగా దరఖాస్తులు స్వీకరించకుండా, ఎంపిక కమిటీ తన విచక్షణాధికారంతో పురస్కార గ్రహీతలను ఎంపిక చేస్తుంది.

1. వి.ఆర్. నార్ల జీవిత సాఫల్య పురస్కారం
2. కొక్కు అహోబలరావు ఉత్తమ ఫోటో జర్నలిస్టు అవార్డు
3. మద్దూరి అన్నపూర్ణయ్య పేరిట రాష్ట్రంలోని చిన్న, మధ్యతరహా వార్తాపత్రికల సంపాదకులకు అందించే అవార్డు

### దరఖాస్తుల ఆధారంగా కమిటీ ఎంపిక చేసే అవార్డులు

1. కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు ఉత్తమ జర్నలిస్టు అవార్డు

నగదు పురస్కారం: రూ.2 లక్షలు

అర్హతలు:

జర్నలిజం వృత్తిలో కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగి, వృత్తిపరమైన ప్రతిభను కనబరిచిన పూర్తికాలపు జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న పేరొందిన తెలుగు, ఆంగ్ల వార్తాపత్రికలు లేదా పీరియాడికల్స్ కోసం ఆంధ్రప్రదేశ్‌లో లేదా రాష్ట్రం వెలుపల పనిచేస్తున్న జర్నలిస్టులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.

1. ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డులు

గ్రామీణ జర్నలిజంలో విశేష ప్రతిభ కనబరిచిన ముగ్గురు



జర్నలిస్టులకు ప్రముఖ పాత్రికేయుల పేర్లతో మూడు అవార్డులు అందజేస్తారు.

ఖాసా సుబ్బారావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు

ముట్నూరి కృష్ణారావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు

మద్దుకూరి చంద్రశేఖరరావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు

ఒక్కో అవార్డు నగదు పురస్కారం: రూ.1 లక్ష

అర్హతలు:

ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న తెలుగు, ఆంగ్ల దినపత్రికల్లో గ్రామీణ ప్రాంతాల్లో కనీసం 3 సంవత్సరాల అనుభవం కలిగిన పాత్రికేయులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. గ్రామీణ రిపోర్టింగ్‌లో విశేష అనుభవం గడించిన మాజీ జర్నలిస్టులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

1. సావిత్రిబాయి పూలే ఉత్తమ మహిళా జర్నలిస్టు అవార్డు

నగదు పురస్కారం: రూ.1 లక్ష

అర్హతలు:

రాష్ట్రంలో వెలువడే తెలుగు, ఆంగ్ల వార్తాపత్రికలు లేదా పీరియాడికల్స్‌లో పనిచేస్తున్న మహిళా రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

1. ఉత్తమ కార్టూనిస్టు అవార్డు

నగదు పురస్కారం: రూ.1 లక్ష

అర్హతలు:

ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న తెలుగు, ఆంగ్ల దినపత్రికల్లో పనిచేస్తున్న కార్టూనిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు. కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి.

1. అబుల్ కలాం ఆజాద్ ఉత్తమ ఉర్దూ జర్నలిస్టు అవార్డు

నగదు పురస్కారం: రూ.1 లక్ష

అర్హతలు:

ఉర్దూ పత్రికల్లో జర్నలిస్టుగా పనిచేస్తూ కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఉర్దూ జర్నలిజానికి అందించిన సేవలు, గ్రామీణ ప్రాంతాల సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై చేసిన రిపోర్టింగ్, మొత్తం వృత్తిపరమైన పనితీరును ప్రామాణికంగా తీసుకుని అవార్డు గ్రహీతను ఎంపిక చేస్తారు.

1. ఉత్తమ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అవార్డు

నగదు పురస్కారం: రూ.1 లక్ష

అర్హతలు:

కనీసం 5 సంవత్సరాల అనుభవం కలిగి, ఆంధ్రప్రదేశ్‌లో ప్రసారమయ్యే ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లు, కేబుల్ నెట్‌వర్క్‌లలో పనిచేస్తున్న జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు. దూరదర్శన్, రేడియోలో పనిచేస్తున్న జర్నలిస్టులు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

1. ఉత్తమ వీడియో జర్నలిస్టు అవార్డు

నగదు పురస్కారం: రూ.1 లక్ష

అర్హతలు:

కనీసం 5 సంవత్సరాల అనుభవం కలిగి, ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లలో పనిచేస్తున్న వీడియో జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు.

దరఖాస్తు విధానం -- ముఖ్య నిబంధనలు

జర్నలిస్టులు తాము పనిచేస్తున్న సంస్థ, ఉద్యోగ వివరాలు, తమ అర్హతలకు సంబంధించిన పూర్తి వివరాలతో వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకోవాలి.

దరఖాస్తుతో పాటు కనీసం 5 వ్యాసాలు, వార్తా కథనాలు, ఫొటోలు, కార్టూన్లు లేదా వీడియో క్లిప్పింగ్స్ జతచేయాలి. అవి 2025 క్యాలెండర్ సంవత్సరంలో (01-01-2025 నుంచి 31-12-2025 వరకు) ప్రచురితమైనవి/ప్రసారమైనవి అయి ఉండాలి.

వ్యాసాలు, వార్తా కథనాలు తదితర ఆర్టికల్స్‌ను ఫొటోకాపీల రూపంలో కూడా దాఖలు చేయవచ్చు.

అవార్డు గ్రహీతల ఎంపికకు సంబంధించి ఎంపిక కమిటీదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు అనుమతించబడవు.

ఏదైనా విభాగంలో తగిన సంఖ్యలో లేదా తగిన ప్రమాణాలతో దరఖాస్తులు అందలేదని కమిటీ భావించినట్లయితే, సంబంధిత అవార్డును ప్రకటించకుండా నిలిపివేసే అధికారం ఎంపిక కమిటీకి ఉంటుంది.

ఉత్తమ జర్నలిస్టు పురస్కారాలకు సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, ఇతర నిబంధనలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలోని మీడియా రిలేషన్స్ వెబ్‌సైట్‌లో పరిశీలించవచ్చు: (https://mediarelations.ap.gov.in/media)

## ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించండి



హైదరాబాద్: భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో పెట్టుబడులు పెట్టేలా సింగపూర్ కంపెనీలను ప్రోత్సహించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆ దేశ ప్రతినిధుల బృందాన్ని కోరారు. సెమీకండక్టర్ రంగంలో సింగపూర్‌కు ఉన్న సాంకేతిక, పారిశ్రామిక అనుభవాన్ని తెలంగాణతో అనుసంధానించి.. రాష్ట్రంలో ఫ్యాబ్ పరిశ్రమలతో పాటు అనుబంధ పరిశ్రమలు, సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేసేలా సింగపూర్ కంపెనీల భాగస్వామ్యాన్ని మరింత పెంచేందుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన ఎనర్జీ అండ్ ట్రేడ్ శాశ్వత కార్యదర్శి ఆగస్టిన్ లీ నేతృత్వంలోని ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం బుధవారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబుతో సమావేశమైంది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు... అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను 'గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ హబ్'గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున తీసుకుంటున్న చర్యలను వివరించారు. హై వాల్యూ ఇండస్ట్రీస్, ఆర్ అండ్ డీ, టెక్నాలజీ ఆధారిత పరిశ్రమలకు అవసరమైన ఎకోసిస్టమ్‌ను రాష్ట్రంలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. ఐటీ/ఐటీఈఎస్, ఎమర్జింగ్ టెక్నాలజీస్, సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్, అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్, లైఫ్‌సైన్సెస్, బయోటెక్నాలజీ, ఏరోస్పేస్, గ్రీన్ టెక్నాలజీ, రెన్యూవబుల్ ఎనర్జీ, లాజిస్టిక్స్ అండ్ సప్లై చైన్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆర్ అండ్ డీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఇన్నోవేషన్ తదితర రంగాల్లో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు సింగపూర్ కంపెనీలకు విస్తృత అవకాశాలున్నాయన్నాయని పేర్కొన్నారు. ఆ మేరకు తెలంగాణలో ఉన్న అనుకూలతలు, అవకాశాలపై అవగాహన కల్పించాలని కోరారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED 9147/1, SRI LAKSHMI NARASIMHA YOGIMAILAVARAM ARCH ROAD, YOGIMAILAVARAM,TIRUPATHI,AP - 517503.A.P .VSAR PUBLICATIONSDOOR NO. 403, PANTA STREET, TIRUPATHI - 517501.RNI NO : APTEL/26/A5325. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com